క్లుప్తంగా

7న మెగా వైద్యశిబిరం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పండుగ సాయన్న సామాజిక సేవ సంస్థ, రజకుల యువజన క్రాంతి సంయుక్త ఆధ్వర్యంలో కొత్త గంజ్‌లో ఆదివారం ఉదయం 7 గంటలకు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించనున్నారు. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణముదిరాజ్ వివరాలు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని ఆహ్వానించారు. శివన్న తదితరులు పాల్గొన్నారు.

రాబోయే 40రోజులు కష్టపడాలి

పాలమూరు: పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయి కార్యకర్తల నుంచి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఈనెల 9లోపు బూత్ కమిటీలు ఏర్పాటు కావాలని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. ప్రతి కార్యకర్త కసిగా పని చేస్తేనే పార్టీ అభ్యర్థి గెలుపు సాధ్యం అవుతుందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో ఉన్న కాశీకాంబ కల్యాణ మండపంలో శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణ, రూరల్ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. బూత్ స్థాయిలో కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే 40రోజులు కష్టపడితే బీజేపీకి వచ్చే మెజార్టీని ఎవరూ ఆపలేరన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో చేసిన మోసాలను బయటపెట్టాలన్నారు. అదేవిధంగా పద్మావతి కాలనీలో ఆమె నివాసంలో శుక్రవారం కొత్తకోట మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్, బీఎస్పీ పార్టీల కార్యకర్తలు బీజేపీలో చేరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిసాయం

అడ్డాకుల: మండలంలోని కందూర్ గ్రామానికి చెందిన మంగలి రామేశ్వరమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా.. బాధిత కుటుంబాన్ని బీజేపీ జిల్లా నాయకుడు మున్నూర్ రమేష్ శుక్రవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. మాజీ ఉప సర్పంచ్ శంకర్, రాకేష్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

డీఆర్‌సీసీ పరిశీలన

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక కోయిల్‌కొండ ఎక్స్ రోడ్డులోని డంపింగ్ యార్డులో ఏర్పాటు చేసిన డీఆర్‌సీసీని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ పరిశీలించారు. అక్కడ పొడి చెత్తను వేరే చేసే విధానాన్ని నిర్వాహకులతో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిన్న, ఎదిర శివశంకర్, గోటూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: రీయంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ నాయకురాలు మమత పేర్కొన్నారు. ఈమేరకు ఎస్‌ఎఫ్‌ఐ 41వ జిల్లా మహాసభల నేపథ్యంలో తెలంగాణ చౌరస్తాలోని రెడ్‌క్రాస్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బకాయిలను వెంటనే విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రశాంత్, భరత్, రాములు, భరత్, ఈశ్వర్, రాధిక, నందు, సాయి, రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య



నవాబుపేట: ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని.. ఎంతో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు బోధన చేస్తారని మండల విద్యాశాఖ అధికారి రాజునాయక్ అన్నారు. శుక్రవారం కొల్లూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో సీఆర్‌పీ జనార్దన్, హెచ్‌ఎం రాంచంద్రయ్య, ఎంపీటీసీ తులసీరాంనాయక్, రఘు, చందర్, రాజు, వాసు పాల్గొన్నారు.

కిరణ్‌కు ఘననివాళి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: కిరణ్ ఆశయాల సాధనకు కృషి చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి సి.వెంకటేశ్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇండస్ట్రీయల్ ఏరియాలో కిరణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏప్రిల్ 5 వరకు సంతాప సభలు నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎం.సతీశ్, రైస్‌మిల్ సంఘం నాయకులు బుజ్జి, రాములు, వెంకటయ్య, అంజనేయులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.





దమగ్నాపురంలో నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి



జిల్లాకేంద్రంలో నివాళి అర్పిస్తున్న టీఎన్‌జీఓ నాయకులు



నివాళి అర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు



జిల్లాకేంద్రంలోని విద్యుత్ భవనం ఆవరణలో ..

స్ఫూర్తిప్రదాత జగ్జీవన్‌రాం



జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



జిల్లా కేంద్రంలో నివాళి అర్పిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

సాక్షినెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం బాబుజగ్జీవన్‌రాం జయంతి ఘనంగా నిర్వహించారు. బహుజనుల అభ్యున్నతే ధ్యేయంగా తన జీవితాన్ని అర్పించిన గొప్ప యోధుడు బాబూ జగ్జీవన్‌రాం అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. భారతదేశ పునర్నిర్మాణంలో ప్రభావవంతమైన పాత్రను పోషించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ లింగంనాయక్, మీడియా సెల్ ఇన్‌చార్జ్ సీజె బెనహర్, డాక్టర్ శామ్యూల్, డాక్టర్ రామ్మోహన్, లయన్ నటరాజ్, రాములుయాదవ్, ఎన్‌పీ వెంకటేష్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, అమరేందర్‌రాజు, లక్ష్మణ్‌యాదవ్, అజ్మత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

● ఉద్యోగుల సంఘం జేఏసీచైర్మన్, టీఎన్‌జీఓ అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి, జిల్లాకార్యదర్శి చంద్రనాయక్, కోశాధికారి కృష్ణమోహన్, జాయింట్ సెక్రెటరీ కృష్ణకాంత్, జెడ్పీ సూపరింటెండెంట్ ఆనంద్ తదితరులు నివాళి అర్పించారు.

● బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ తెలంగాణ చౌరస్తాలో జగ్జీవన్ రాం విగ్రహానికి నివాళి అర్పించారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రఅధ్యక్షుడు కృష్ణముదిరాజ్, అదేవిధంగా రజకుల యువజన క్రాంతి సంఘాల నాయకులు శివన్న, పటేల్ రాకేష్, పవన్‌కుమార్, మనోహర్, నాగన్న, రాజు, విజయ్‌బాబు పాల్గొన్నారు.

● విద్యుత్‌భవనం ఆవరణలో ట్రాన్స్ కో ఎస్‌ఈ రమేష్, డీఈటీ చంద్రమౌలి, యూనియన్ నాయకులు విజయ్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

● బహుజన క్లాస్ టీచర్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు, రిటైర్డ్ డీఈఓ విజయ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు. టీపీఆర్టీయూ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్, రాష్ట్ర కార్యదర్శులు ఆనంద్‌రెడ్డి, భీమ్‌రెడ్డి, విజయబాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

● పాలమూరు యూనివర్సిటీలో ఏబీవీపీ ఆధ్వర్యంలో శివకుమార్, కృష్ణకుమార్, నాగేష్, వేణుగోపాల్, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

● ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో కమలాకర్, రాము, శ్రీను, లేపాక్షి, వంశీకుమార్ పాల్గొన్నారు.

● పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నారాయణగౌడ్, రఘురాంరెడ్డి తదితరులు నివాళి అర్పించారు. సుధాకర్‌రెడ్డి, మధన్‌మోహన్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, విజయానంద్, పురేందర్ పాల్గొన్నారు.

● కోయిల్‌కొండలో దళిత సంఘాల నాయకులు జెట్టిరాజశేఖర్, వెంకటయ్య, మొగులయ్య, టైలర్‌వెన్న, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

● జడ్చర్లలో ఆయా పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, యువజనసంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

● అడ్డాకుల బస్టాండ్ వద్ద కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునగలశెట్టి బాలరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రసాద్, నరేష్, జీవరత్నం, శ్రీకాంత్, రాజరత్నం, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

● బాబు జగ్జీవన్‌రాం ఆశయాలను కొనసాగించాలని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దమగ్నాపురంలోని ఎమ్మెల్యే నివాసంలో జగ్జీవన్‌రాం జయంతి నిర్వహించారు.

● మిడ్జిల్‌లో నాయకులు దేవయ్య, బాలయ్య, వెంకటయ్య, దేవరాజ్, దానయ్య, భీంరాజ్, శ్రీనివాస్, భాస్కర్, సైదులు, రాములు, పాల్గొన్నారు.

● నవాబుపేటలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు శాంతయ్య, నర్సింహ, వెంకటయ్య, హమీద్, రాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

● దేవరకద్రలో ఈఓ సీత్యానాయక్, మార్కెట్ మాజీ చైర్మన్ ఆంజనేయులు, అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు రాజు, ఉపాధ్యక్షుడు ప్రదీప్, సభ్యులు పాల్గొన్నారు.

● గండేడ్‌లో బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు ప్రభునాయక్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మహిపాల్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

● పెద్దర్వల్లిలో బీజేపీ మండల నాయకుడు రఘురాంగౌడ్, బాలమణి, బాల్‌రాజుగౌడ్, వీరణ్ణ, కమ్మరి శివయ్య, గొల్లరాజు, రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్లలో ..



కోయిల్‌కొండలో..



దేవరకద్రలో..



గండేడ్‌లో..



పెద్దర్వల్లిలో..



అడ్డాకులలో..



నవాబుపేటలో..



మిడ్జిల్‌లో..

రైతుదీక్షకు వేలాదిగా తరలిరండి



మాట్లాడుతున్న జెడ్పీవైస్‌చైర్మన్ కోడ్గల్ యాదయ్య తదితరులు

జడ్చర్ల టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతువ్యతిరేక విధానాలను నిరసిస్తూ శనివారం ఉదయం తహసీల్దార్ కార్యాలయం ఎదుట తలపెట్టిన రైతుదీక్షకు వేలాదిగా తరలి రావాలని జెడ్పీవైస్‌చైర్మన్ కోడ్గల్ యాదయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మితో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దీక్షకు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి హాజరవుతారని తెలిపారు. నాయకులు పాలాది రామ్మోహన్, పి.మురళి, ఇంతియాజ్‌లు పాల్గొన్నారు.

దేవరకద్ర: కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శనివారం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో రైతు మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు జట్టి నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరు అవుతున్నారని పేర్కొన్నారు.

నవాబుపేట: జడ్చర్లలో నిర్వహించే రైతు దీక్షకు తరలిరావాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహులు శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, ఎంపీపీ అనంతయ్య, లక్ష్మయ్య, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ న్యూటౌన్: బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై నిరసన దీక్ష నిర్వహిస్తున్నట్లు పట్టణ అధ్యక్షుడు శివరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో దీక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొంటారని తెలిపారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

దేవరకద్ర: చిన్నరాజమూర్‌లో మరమ్మతులకు నోచుకోకుండా వృథాగా ఉన్న వాటర్ ప్లాంట్‌ను జీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాగుచేయించి శుక్రవారం ప్రారంభించారు. దీంతో ప్రజలకు స్వచ్ఛమైన మినరల్ వాటర్‌ను ఉచితంగా అందిచండానికి అవకాశం ఏర్పడిందని ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో ఓబీసీ అధ్యక్షులు గోపాల్, నాయకులు భరత్‌కుమార్, ఆంజనేయులు, శ్రీను, మైబు, పాపన్న, సుభాష్, రామచంద్రయ్య, వెంకటయ్య, రాజన్న, చారి తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన 'భగీరథ' నీటి సరఫరా

భూత్పూర్: మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు రాందాస్ తండాలో తాగునీటి ఎద్దడి ఏర్పడింది. రెండు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో రెండు రోజులుగా స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ బోర్ల వద్ద నుంచి నీరు తెచ్చుకుంటున్నారు. కౌన్సిలర్ బాల్‌కోటి పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన



నిరసన తెలుపుతున్న నాయకులు

జడ్చర్ల టౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు సీటు కేటాయించకపోవటంపై ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం అంబేడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. రాష్ట్రంలో 85లక్షల మంది మాదిగలు ఉన్నప్పటికీ ఒక్కరికీ పోటీచేసే అవకాశం కల్పించకపోవటం నాయకులు బచ్చళ్ల వినోద్‌మాదిగ, మాజీ ఎంపీటీసీ డి.కృష్ణయ్య తీవ్రంగా మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ప్రచారానికి వచ్చే కాంగ్రెస్‌నాయకులను అడుగడుగునా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. తమ నేత మందకృష్ణ ఇచ్చే పిలుపుమేరకు ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకుని కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పాలన్నారు. నాయకులు జంగయ్యమాదిగ, బాలయ్య మాదిగ, వెంకటస్వామి, దగ్గుల బారాజు మాదిగ, కరాటే శ్రీను మాదిగ, కావలి సత్యం మాదిగ, భీంరాజ్ మాదిగ, రవీందర్, సాయిలు, విజయ్, శివ, రామస్వామి పాల్గొన్నారు.

'భగీరథ' పైపులైన్లకు మరమ్మతు



దేవరకద్ర: మండల కేంద్రంలోని రాయిచూర్ రోడ్డులో మిషన్ భగీరథ పెద్ద పైప్‌లైన్‌కు శుక్రవారం మరమ్మతులు చేశారు. ఈ ప్రాంతంలో లీకేజీ వల్ల నీరంతా వృథాగా పోతున్నట్లు ఫిర్యాదులు రావడంతో చర్యలు చేపట్టారు. అదేవిధంగా ఆయా చోట్ల లీకేజీలకు మరమ్మతులు చేశారు. ఈఓ సీత్యానాయక్ పనులను పర్యవేక్షణ చేశారు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాసవీమాతకు వైభవంగా పూజలు



దేవరకద్ర: మండల కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం వివిధ రకాల పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం అభిషేకం, అలంకరణ, అర్చన మహా మంగళ హారతి నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చన, లలితా పారాయణం, పల్లకిసేవ ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు, అల్పాహారం అందజేశారు.

ఆలయ పునర్నిర్మాణానికి రూ.50,116ల విరాళం



అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని రామస్వామి గుట్టపై పురాతన కాలంలో నిర్మించిన శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణానికి దాతలు సాయం అందిస్తున్నారు. ఇందులో భాగంగా కొమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహ యాదవ్ శుక్రవారం రూ.50,116ల చెక్కును ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్‌సాగర్‌కు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, విశ్వేశ్‌నాథ్, రాజేష్‌గౌడ్, కొంగరి శ్రీనివాసులు, శివరాములు, నాయకుఉలు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలి



నివాళి అర్పిస్తున్న నిజనిర్ధారణ కమిటీ సభ్యులు

గండేడ్: దొంగతనం వేధింపులతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న బంటు రామాంజనేయులు కుటుంబానికి న్యాయం చేయాలని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి చక్రవర్తి పేర్కొన్నారు. శుక్రవారం నిజనిర్ధారణ కమిటీ సభ్యులు పగిడ్యాల్‌కు వచ్చి రామాంజనేయులు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అతడి చిత్రపటానికి నివాళి అర్పించారు. గత నెల రామాంజనేయులు కృష్టారెడ్డి వేధింపుల కారణంగా చనిపోయాడంటూ మృతదేహన్ని అతడి ఇంటివద్ద ఉంచి ఆందోళన చేస్తే 11 మందిపై కేసులు పెట్టారని అన్నారు. వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కృష్టారెడ్డిని అరెస్టు చేయకుండా బాధితులపైనే కేసులు పెట్టి వారిని ఇబ్బందుల పాలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. రామాంజనేయులు జీతం డబ్బులు, అతని పేర ఉన్న భూమిపై క్రాప్ లోన్ డబ్బులు అన్ని కృష్టారెడ్డి వద్దనే ఉన్నాయని అన్నారు. వాటిని ఎగొట్టాలనే వేధింపులకు గురిచేశారని ఆరోపించారు. కృష్టారెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. వివిధ సంఘాల నాయకులు వీరపాగ సైదమ్మ, గౌరగళ్ల కృష్ణ, తలారి నరేష్, గోవిందు, కిష్టప్ప, నీరటి కృష్ణ, బంటు వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే



మాట్లాడుతున్న నూతి శ్రీకాంత్‌గౌడ్

స్టేషన్ మహబూబ్‌నగర్: అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని ఆపార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ నూతి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించనుందని అన్నారు. తుక్కుగూడలో శనివారం జరిగే బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి 10వేల మంది ప్రజలు వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు హాజరవుతున్నట్లు తెలిపారు. లక్షలాది ప్రజల సమక్షంలో కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీ ఇచ్చిందంటే కచ్చితంగా అమలుచేసి తీరుతుందన్నారు. అంతకుముందు శ్రీకాంత్‌గౌడ్‌ను పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, సీనియర్ నేత ఎన్‌పీ.వెంకటేశ్, ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పవన్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య, పట్టణ అధ్యక్షులు బండి మల్లేష్, నాయకులు జహీర్ అఖ్తర్, లక్ష్మణ్ యాదవ్, కుమార్, రవికుమార్, ఫయాజ్, అజ్మత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్



బాలానగర్‌లో ఇఫ్తార్‌లో ఓ చిన్నారికి కర్జూర తినిపిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



వెన్నాచేడ్‌లో ఇఫ్తార్

బాలానగర్: సర్వ మతాలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ అని.. మత సామరస్యానికి ఇఫ్తార్ ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. ఓబీసీ సెల్ అధ్యక్షుడు తిరుపతి ఇఫ్తార్ ఇవ్వడమే ఇందుకు ఉదాహరణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇఫ్తార్‌లో ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, సాదు వెంకట్‌రెడ్డి, రఫీక్, కేఎస్ఆర్ వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

స్టేషన్ మహబూబ్‌నగర్: భక్తితో చేసే పనికి భగవంతుడు తోడుంటాడని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్స్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం మాజీ కౌన్సిలర్ రాశెద్‌ఖాన్, ఆర్ఎం ఫంక్షన్ ప్యాలెస్‌లో వసీం, ముక్తదీర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్లలో పాల్గొన్నారు. మనిషి జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు భక్తిమార్గం సహాయ పడుతుందన్నారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, ఎం.సురేందర్‌రెడ్డి, నాయకులు సిరాజ్‌ఖాద్రీ, లక్ష్మణ్‌యాదవ్, అజ్మత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

గండేడ్: మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి శుక్రవారం వెన్నాచేడ్‌లో ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్‌అలీ, మాజీ సర్పంచ్ గోపాల్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు మక్సూద్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చిన్నయ్య, కారోబార్ పులిందర్‌రెడ్డి, ఖాసీం, ఖాజా, పాష, అక్రమ్, మతీన్ తదితరులు పాల్గొన్నారు.